క్లుప్తంగా

20 నుంచి తెలుగు రాష్ట్రాల స్థాయి గ్రామీణ కబడ్డీ పోటీలు

గరిడేపల్లి : మండలంలోని సర్వారం గ్రామంలో ఈ నెల 20 నుంచి మూడు రోజుల పాటు దాతల సహకారంతో శ్రీ లక్ష్మీనరసింహ భజరంగ్‌దళ్ యూత్ ఆధ్వర్యంలో తెలుగు రాష్ట్రాల స్థాయిలో గ్రామీణ కబడ్డీ పోటీలు నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు బుధవారం తెలిపారు. ప్రథమ బహుమతి రూ.20,116, రెండో బహుమతి రూ.15,116, మూడో బహుమతి రూ.12,116లతో పాటు మరో మూడు బహుమతులు ఇవ్వనున్నట్లు తెలిపారు. బెస్ట్ రైడర్, బెస్ట్ క్యాచర్, బెస్ట్ డిఫెండర్, బెస్ట్ టీం, బెస్ట్ ఆల్‌రౌండర్ విభాగంలో బహుమతులు అందించనున్నట్లు పేర్కొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న తహసీల్దార్ సరిత

చిలుకూరు : మండల కేంద్రంలో సంఘ బంధం ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసీల్దార్ సరిత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఏపీఎం దుర్గాప్రసాద్, ఆర్‌ఐలు సీతయ్య, మంజుల, ఏఈఓ శిరీష, గురుమూర్తి, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ్‌కుమార్‌రెడ్డి గెలుపు ఖాయం

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌లో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి గెలుపు ఖాయమని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జునరావు అన్నారు. బుధవారం పట్టణంలోని ఎంపీ క్యాంపు కార్యాయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ అభ్యర్థి ఉత్తమ్‌కుమార్ రెడ్డి 50 వేల పైచిలుకు మెజార్టీతో గెలవబోతున్నాడని అన్నారు. కార్యక్రమంలో నాయకులు బాచిమంచి గిరిబాబు, ప్రసాద్, యోహాన్, నాగేశ్వరరావు, ఉపేందర్, కోటేశ్వరరావు, ఉద్దండు, ఫరీద్, తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి ఆర్థికసాయం

కోదాడ : పట్టణంలోని ఆజాద్‌నగర్‌కు చెందిన ఆర్‌ఎంపీ సైదులు ఇటీవల గుండెకు శస్త్రచికిత్స చేయించుకున్నాడు. దీంతో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న సైదులు కుటుంబానికి బుధవారం జమాతే ఇస్లామి హింద్ సభ్యులు రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో సంస్థ బాధ్యులు ఎస్‌కే ఖాజామియా, షఫీ, బదుగుల సైదులు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఎరుకల సంఘం గ్రామ అధ్యక్షుడిగా వీరబాబు

మునగాల : మండలంలోని తాడువాయి గ్రామంలో బుధవారం ఎస్టీ ఎరుకుల సంఘం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆ సంఘం తాడువాయి గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కుంభం వీరబాబు, ఉపాధ్యక్షులుగా కుంభం శ్రీను, కుంభం మల్లయ్యతో పాటు 15 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఎరుకల సంఘం కులపెద్దలు కుంభం లింగయ్య, కుంభం వెంకన్న, కుంభం బోడయ్య, వీరబాబు, అనీల్, నాగరాజు, ముత్తయ్య, ఉపేందర్ పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌లో బీఎస్పీ జెండా ఎగురవేస్తాం



మేనిఫెస్టో కరపత్రం విడుదల చేస్తున్న బీఎస్పీ నాయకులు

గరిడేపల్లి : హుజూర్‌నగర్ నియోజకవర్గంలో బీఎస్పీ జెండా ఎగురవేయడం ఖాయమని ఆ పార్టీ జిల్లా ఇన్‌చార్జ్ రాపోలు నవీన్‌కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో బీఎస్పీ మేనిఫెస్టో కరపత్రాలను ఆయన విడుదల చేసి మాట్లాడారు. అన్ని వర్గాల ప్రజలకు లబ్ధిచేకూరేలా బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ 10 ప్రధాన హామీలతో కూడిన మేనిఫెస్టో విడుదల చేసినట్లు తెలిపారు. సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు అమర వెంకటేశ్వర్లు, తొక్కల నాగార్జున, బొజ్జ పవన్, ప్రేమ్‌కుమార్, సతీష్, మచ్చ రవి, పిట్ట రాజు, రాకేష్, గోపి, రేవంత్, వేణు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ఏర్పాట్ల పరిశీలన

మఠంపల్లి : మండలంలోని రఘునాథపాలెం, గుండ్లపల్లి, బక్కమంతులగూడెం తదితర గ్రామాల్లో అసెంబ్లీ ఎన్నికల ఏర్పాట్లను మండల ఎంసీసీ బృందం బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంసీసీ ఇన్‌చార్జ్, ఎంపీడీఓ జానకిరాములు మాట్లాడుతూ ఫ్లెక్సీల తొలగింపు, వాల్‌రైటింగ్ చెరిపివేతతో పాటు పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశామన్నారు. నర్సరీల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్‌ఐ సైదులు, మండల పరిషత్ జేఏ వెంకటయ్య, జీపీ జేఏ మట్టయ్య, కార్యదర్శులు వెంకటేశ్వర్లు, నరసింహారావు, సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలపై ప్రచారం చేయాలి

- హుజూర్‌నగర్ ఎమ్మెల్యే సైదిరెడ్డి, ఆగ్రోస్ కార్పొరేషన్ చైర్మన్ విజయసింహారెడ్డి



నేరేడుచర్ల : బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి, ఎన్నికల ఇన్‌చార్జ్ విజయసింహారెడ్డి



పాలకవీడు : బూత్ కమిటీల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి

నేరేడుచర్ల : తెలంగాణ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల పేదల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేయాలని బీఆర్‌ఎస్ పార్టీ హుజూర్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, బీఆర్‌ఎస్ హుజూర్‌నగర్ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జ్, తెలంగాణ ఆగ్రోస్ కార్పొరేషన్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి కోరారు. బుధవారం నేరేడుచర్లలోని ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన మండల స్థాయి బూత్ కమిటీల సమావేశంలో వారు మాట్లాడారు. నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక కాంగ్రెస్ పార్టీ వారు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, తప్పుడు ప్రచారాన్ని నియోజకవర్గ ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఉత్తమ్ మాయమాటలకు ఎవరూ తలొగ్గరని, మాయమాటలతో కాకుండా ఉత్తమ్ అభివృద్ధిలో పోటీపడాలన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, పట్టణ పార్టీ అధ్యక్షుడు కొణతం సత్యనారాయణరెడ్డి, ఎంపీపీ జ్యోతి, వైస్ ఎంపీపీ లక్ష్మీనారాయణ, మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, డీసీసీబీ డైరెక్టర్ అప్పిరెడ్డి, లింగయ్య, సైదులు, మురళి, నారాయణరెడ్డి, సోమిరెడ్డి, శ్రీకాంత్, శ్రీనివాస్, పెండెం శ్రీనివాస్ గౌడ్, ఎలిషా, సుదర్శన్, కౌన్సిలర్ అలక సరితసైదిరెడ్డి తదితరులు ఉన్నారు.

అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్‌ఎస్‌లో చేరికలు

నేరేడుచర్ల : నేరేడుచర్ల మున్సిపాలిటీలో చేసిన అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీకి బీఆర్‌ఎస్ పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. బుధవారం నేరేడుచర్ల మున్సిపాలిటీలోని 4 వార్డు బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు తుమ్మలూరి సైదిరెడ్డి, 5వ వార్డు కౌన్సిలర్ అలక సరితసైదిరెడ్డిల ఆధ్వర్యంలో 100 మంది కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా హుజూర్‌నగర్ ఎన్నికల ఇన్‌చార్జ్ తిప్పన విజయసింహారెడ్డితో కలిసి ఆయన మాట్లాడుతూ ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని అన్నారు. బీఆర్‌ఎస్‌లో చేరిన వారిలో రాంరెడ్డి, మాదవరెడ్డి, నాగరాజు, వరప్రసాద్, మధు, వినయ్, అరుణ్, నవీన్, నగేష్, వెంకన్న, మల్లారెడ్డి, సీతారాంరెడ్డి, ఉపేందర్, ఏసు తదితరులు ఉన్నారు.

అభివృద్ధి పథంలో హుజూర్‌నగర్

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. బుధవారం మేళ్లచెరువు, నేరేడుచర్ల, గరిడేపల్లి మండలాలకు చెందిన పలువురు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రోస్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్, నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జ్ తిప్పన విజయసింహారెడ్డి, ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నిర్వాసితులకు ఇళ్లు ఇప్పిస్తా

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌లోని చింతల బజార్‌లో ఎమ్మెల్యే సైదిరెడ్డి బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలువ కట్ట నిర్వాసితులు, రోడ్డు విస్తరణలో ఇళ్లు కోల్పోయిన ప్రతిఒక్కరికి తిరిగి ఇళ్లు ఇప్పిస్తానన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు అమర్‌నాథ్‌రెడ్డి, అమర్‌గౌడ్, కౌన్సిలర్ జక్కుల శంబయ్య, నాయకులు సాయిరాం, ప్రదీప్ పాల్గొన్నారు.

దేశంలో తెలంగాణ నంబర్ వన్

పాలకవీడు : తెలంగాణ అన్ని రంగాల్లో దేశంలోనే నంబర్ వన్ స్థానంలో ఉందని ఎమ్మెల్యే సైదిరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అంజిరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన బూత్ కమిటీ, ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్రం ఏర్పాటు నుంచి నేటివరకు జరిగిన అభివృద్ధి, సంక్షేమాలను గడపగడపకూ తిరిగి వివరించాలని కార్యకర్తలకు, నాయకులకు దిశానిర్దేశం చేశారు. కొందరు టూరిస్టులా వచ్చి వెళ్తుంటారని వారి మాయమాటలు నమ్మి మోసపోవద్దని ఎంపీ ఉత్తమ్‌ను ఉద్దేశించి అన్నారు. పార్టీ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జ్ విజయసింహారెడ్డి, మండల ఇన్‌చార్జ్ నవీన్‌నాయక్, దర్గారావు, సత్యనారాయణరెడ్డి, అప్పిరెడ్డి, రామారావు, వెంకట్‌రెడ్డి ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

అవినీతి రాజకీయాలను అంతమొందిద్దాం

- కాంగ్రెస్ పార్టీ కోదాడ ఎమ్మెల్యే అభ్యర్థి పద్మావతిరెడ్డి

అనంతగిరి : తెలంగాణలో అవినీతి రాజకీయాలను అంతమొందిద్దామని కాంగ్రెస్ పార్టీ కోదాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి అన్నారు. కోదాడ నియోజకర్గానికి ఈశాన్య గ్రామమైన అనంతగిరి మండలం కొత్తగూడెం నుంచిబుధవారం ఆమె ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. కొత్తగూడెం, గోండ్రియాల, లాకరం, బొజ్జిగూడెంతండా, శాంతినగర్, మొగలైకోట, కిష్టాపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మావతిరెడ్డి మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ నాయకులు గతంలో ఎన్నడులేని విధంగా రాష్ట్రంలో అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. ప్రభుత్వం ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని కూడా ప్రజలకు అందించకుండా, కేవలం తమ అనుకూల వర్గాలకు మాత్రమే అందించి పేద ప్రజలకు అన్యాయం చేసిందన్నారు. సామన్య ప్రజలు ఇల్లు కట్టుకునేందుకు కావాల్సిన మట్టి, ఇసుకపై వ్యాపారాలు చేసి ప్రజలపై అక్రమ కేసులు పెట్టించిన మల్ల య్యయాదవ్‌ను ఓడిస్తేనే కోదాడ నియోజకర్గం అభివృద్ధికి నోచుకుంటుందన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను గెలిచిన వెంటనే అమలు చేసి ప్రజలకు అందిస్తామన్నారు. ఆమె వెంట కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాసరెడ్డి, గునుకుల గోపాల్‌రెడ్డి, బాణోతు బాబునాయక్, గుర్రం వెంకటరెడ్డి, నాగుల్‌మీర, వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

23న విజయదశమి

భానుపురి (సూర్యాపేట) : విజయదశమి (దసరా) పండుగ ఈనెల 23న నిర్వహించుకోవాలని తెలంగాణ విద్వత్‌సభ నిర్ణయించినట్లు వైదిక బ్రాహ్మణ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు మంత్రమూర్తి శంకరమూర్తి తెలిపారు. బుధవారం సూర్యాపేట పట్టణంలోని రామలింగేశ్వరస్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో వైదిక బ్రాహ్మణ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పులి అచ్యుతారామశర్మ, పట్టణ కార్యదర్శి యల్లంభట్ల రమేష్‌శర్మ, నాగయ్య శాస్త్రి, మంత్రమూర్తి లక్ష్మణశాస్త్రి, పులి హరిప్రసాద్ శర్మ, అరిపిరాల జనార్దన్‌శర్మ, ఇరువంటి శివరామకృష్ణ, రెంటాల సతీష్‌శర్మ, తేరాల కిశోర్‌శర్మ, కృష్ణమూర్తిశర్మ, మంత్రమూర్తి ప్రసాద్‌శర్మ, జునూతుల వశిష్టాశర్మ, విశ్వేశ్వర శర్మ, వెంకటాచార్యులు, దుర్గాప్రసాద్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

గీత పనివారల సంఘం సభ్యత్వాలు అందజేత

హుజూర్‌నగర్ : ప్రభుత్వం కల్లు గీత కార్మికులు మరణిస్తే వారి కుటుంబాలకు రూ.10లక్షలు భీమా చెల్లించాలని గీత పనివారల సంఘం రాష్ట నాయకుడు పాలకూరి బాబు కోరారు. సంఘం ఏర్పడి 65 ఏళ్ల పూర్తయిన సందర్భంగా బుధవారం హుజూర్‌నగర్‌లో సంఘ సభ్యత్వాలను చేర్పించారు. ఈనెల 19, 20 తేదీల్లో సంఘం వార్షికోత్సవాలను ఘనంగా జరపాలని కోరారు. కార్యక్రమంలో గీత కార్మికులు కృష్ణ, సైదులు, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల పరామర్శ

మోతె : మండలంలోని నర్సింహాపురంలో అనారోగ్యంతో బాధపడుతున్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గార్లపాటి నర్సింహారెడ్డిని మంగళవారం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి, పార్టీ కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసుదన్‌రెడ్డి పరామర్శించారు. పార్టీ నాయకులు పులి ఆదయ్య, అశోక్‌రెడ్డి, సర్పంచ్ అనిత వెంకటేశ్వర్లు, ప్రసాద్, లింగయ్య, లక్ష్మీనారాయణ ఉన్నారు.

కోటయ్యకు నివాళి

కోదాడరూరల్ : మండలంలోని గుడిబండకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నామవరపు కోటయ్య(75) బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మృతదేహాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్‌రెడ్డి సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం కల్పించారు. నివాళులర్పించిన వారిలో ఇర్ల నరసింహారెడ్డి, ఎండీ.రఫీ, ఒరుగంటి రామకృష్ణారెడ్డి, హసన్‌అలీ, పులి రాజారావు, గామయ్య, సిద్దు, శ్రీను, ప్రసాద్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఆటోనగర్ ఏర్పాటు చేయాలి

హుజూర్‌నగర్ : కార్మికుల కోసం రానున్న ప్రభుత్వం హుజూర్‌నగర్‌లో ఆటోనగర్ ఏర్పాటు చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి యల్క సోమయ్యగౌడ్ అన్నారు. బుధవారం పట్టణంలో నియోజకవర్గ హౌస్ వెల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ అనుబంధ) సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ కార్మికుల బతుకులు మారడం లేదన్నారు. ఎన్నికలలో వాగ్దానాలు ఇచ్చి అమలు చేయడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని ఆయన చెప్పారు. కార్యక్రమంలో జానిప్రసాద్, నరేష్, రంగారావు, గంగాధర్, రమేష్, సైదులు, బాలకష్ణ, అంజి, రాంబాబు, నాగరాజు, క్రాంతి, జానీ, వెంకటేశ్వర్లు, రామకష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఉప ఎన్నిక హామీలు ఉత్తివేనా..

హుజూర్‌నగర్ : ఇళ్లు ఇస్తానని ఉప ఎన్నికల్లో ఎమ్మెల్యే సైదిరెడ్డి ఇచ్చిన హామీలు ఉత్తివేనా అని మలిదశ ఉద్యమకారుడు, కాంగ్రెస్ నాయకుడు యడ్ల విజయ్ ప్రశ్నించారు. బుధవారం ఆయన పట్టణంలో విలేకరులతో మాట్లాడారు. నిర్వాసితులకు ఇళ్లు ఇస్తానని ఎమ్మెల్యే మాట ఇచ్చారని చెప్పారు. ఉప ఎన్నికల్లో గెలిచి నాలుగు ఏళ్లు అయినా ఎందుకు పంచలేదో కారణం ఏమిటో తెలపాలని ఆయన కోరారు.

పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

- ఎస్పీ రాహుల్ హెగ్డే



హుజూర్‌నగర్ : దొండపాడు చెక్‌పోస్టును తనిఖీ చేస్తున్న ఎస్పీ రాహుల్ హెగ్డే

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో సరిహద్దు ప్రాంతంలో సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ రాహుల్ హెగ్డే ఆదేశించారు. బుధవారం చింతలపాలెం మండలంలోని దొండపాడు, బుగ్గమాదారం బల్లకట్టు, పులిచింతల ప్రాజెక్టు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన అంతర్రాష్ట్ర సరిహద్దు ఇంటిగ్రేటెడ్ పోలీస్ చెక్ పోస్టులను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాతో అంతర్రాష్ట్ర సరిహద్దు కలిగిన కృష్ణపట్టె, కృష్ణానది తీరం వెంట ఆరు ప్రాంతాల్లో అంతర్ రాష్ట సరిహద్దు చెక్ పోస్టులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సరిహద్దు రాష్ట్రం నుంచి జిల్లాలోకి ఎలాంటి అక్రమ రవాణా జరగకుండా కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేశామని చెప్పారు. అక్రమ నగదు, మద్యం, విలువైన అభరణాలు, ఇతర విలువైన వస్తువులు సరిహద్దు దాటి జిల్లాలోకి రాకుండా పహారా కాస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట కోదాడ డీఎస్పీ ప్రకాష్, కోదాడ రూరల్ సీఐ రామకష్ణారెడ్డి, ఎస్‌ఐ సైదిరెడ్డి, సిబ్బంది ఉన్నారు.

అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు

మునగాల : ఎన్నికల సమయంలో ప్రతి పౌరుడు ఎన్నికల నియమావళికి లోబడి నడచుకోవాలని, అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను ఆయన సందర్శించారు. ఎన్నికల నిర్వహణ, భద్రత చర్యల పర్యవేక్షణలో భాగంగా ఆయన మునగాల సర్కిల్ పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఎన్నికల నిర్వాహణకు సంబంధించిన ప్రణాళిక, ఎన్‌ఫోర్స్‌మెంట్ పనులను పరిశీలించారు. మునగాల పోలీస్ స్టేషన్ పరిధిలోని కలకోవ, నారాయణగూడెం, జగన్నాథపురం, నర్సింహులగూడెం, నేలమర్రి గ్రామాల చరిత్రను స్థానిక సీఐ, ఎస్‌ఐలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట కోదాడ డీఎస్పీ ప్రకాష్, సీఐ వీరరాఘవులు, ఎస్‌ఐ పి.లోకేష్ సిబ్బంది ఉన్నారు.

ఆనందోత్సాహాలతో బతుకమ్మ సంబరాలు



హుజూర్‌నగర్ : రెడ్డి బజారులో బతుకమ్మ ఆడుతున్న మహిళలు, యువతులు



హుజూర్‌నగర్ : 3వ వార్డులో..

పాలకవీడు : మండలంలోని బొత్తలపాలెంలో అభ్యుదయ కమిటీ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బతుకమ్మ వేడుకల్లో ఆడపడుచులు, చిన్నారులు ఆనందోత్సాహాలతో పాల్గొని ఆడిపాడారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, మహిళలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

మోతె పీహెచ్‌సీలో..

మోతె : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం మహిళా ఉద్యోగులు బతుకమ్మ సంబరాలను ఆనందంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గౌరీ పూజ నిర్వహించారు. అనంతరం బతుకమ్మ ఆడారు.

హుజూర్‌నగర్ : పట్టణంలో బతుకమ్మ వేడుకలు కొనసాగుతున్నాయి. బుధవారం వివిధ వార్డుల్లో మహిళలు, యువతులు బతుకమ్మలు పేర్చి కూడళ్ల వద్దకు చేర్చి ఆడిపాడారు. అనంతరం సమీపంలోని నీటిలో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.



నడిగూడెం : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..

కళాశాలలో బతుకమ్మ సంబరాలు

నడిగూడెం : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన బతుకమ్మలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మన్నెం సోమయ్య, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్ : 10వ వార్డులో..



పాలకవీడు : బొత్తలపాలెంలో..

కాంగ్రెస్ హయాంలోనే హుజూర్‌నగర్ అభివృద్ధి

- ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



హుజూర్‌నగర్ : పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎంపీ ఉత్తమ్

హుజూర్‌నగర్ : కాంగ్రెస్ హయాంలోనే హుజూర్‌నగర్ నియోజకవర్గం అభివృద్ధి చెందిందని ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. హుజూర్‌నగర్‌లో వివిధ వార్డులకు చెందిన బీఆర్‌ఎస్ నాయకులు పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎంపీ క్యాంపు కార్యాలయంలో ఆయన పార్టీ కండువాలను కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో అవినీతికి తావులేకుండా అభివృద్ధి పథంలో నడవాలంటే అది ఉత్తమ్‌తోనే సాధ్యమని అన్నారు. పార్టీలో చేరిన వారిలో ఆయిల వెంకన్న గౌడ్, పశ్య వెంకటరెడ్డి, చంద్రం, శంబయ్య, వెంకటరెడ్డి, సత్యనారాయణ, అంజయ్య, కాశయ్య, ధనమ్మ, వీరస్వామి, మల్లేష్, నరసింహారెడ్డి, ప్రవీణ్ కుమార్ ఉన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మల్లికార్జునరావు, మల్ల య్య, వీరబాబు, శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు శ్రవణ్ కుమార్, రాజానాయక్, నాయకులు సైదులు, నాగేశ్వరరావు, ఉద్దండు, ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు

మేళ్లచెరువు : మండలంలోని వెంకట్రామపురంలో వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు మంగళవారం రాత్రి నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీ, టీపీసీసీ మాజీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి పార్టీ కండువాలు పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన వెంట నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టూరిస్టుల్లా వచ్చేవారి మాటలు నమ్మొద్దు

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్



అనంతగిరి : గోండ్రియాల శివాలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్



మునగాల : ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్

అనంతగిరి : కోదాడ నియోజకవర్గానికి టూరిస్టుల్లా వచ్చిపోయే నాయకుల మాటలను ప్రజలు నమ్మవద్దని కోదాడ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ పార్టీ కోదాడ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. బుధవారం మండలంలోని గోండ్రియాల నుంచి మొదటిరోజు ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి సీఎం కేసీఆర్ నిరంతరం పాటుపడ్డారని తెలిపారు. ఏ ప్రభుత్వం అమలు చేయనన్ని పథకాలను తమ ప్రభుత్వం ప్రజలకు అందించిందని చెప్పారు. కార్యక్రమంలో ఆయల కమిటీ చైర్మన్ గంగూరి శ్రీనివాసరావు, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

మునగాల : అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ప్రతి నాయకుడు, కారకర్త సైనికుడిలా పనిచేయాలని బీఆర్‌ఎస్ కోదాడ నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని వాసవీ భవన్‌లో నిర్వహించిన బీఆర్‌ఎస్ బూత్ కమిటీలు, ముఖ్య నాయకులు, క్రియాశీలక కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా రూపొందించిన బీఆర్‌ఎస్ మేఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. బీఆర్‌ఎస్ కోదాడ నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు ఎమ్మెల్సీ రవీందర్‌రావు మాట్లాడుతూ కోదాడ గడ్డపై తిరిగి బీఆర్‌ఎస్ జెండా ఎగురవేసి రెండవసారి మల్లయ్య యాదవ్‌ను ఎమ్మెల్యేగా అసెంబ్లీకి పంపించాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు తొగరు రమేష్, మండల సీనియర్ నాయకులు కందిబండ సత్యనారాయణ, నల్లపాటి శ్రీనివాసరావు, అజయ్‌కుమార్, ఎలక నరేందర్‌రెడ్డి, కోల ఉపేందర్‌రావు, రామిరెడ్డి, సీతారాములు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

మరోసారి గులాబీ జెండా ఎగురవేయాలి

చిలుకూరు : ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి కోదాడ నియోజకవర్గంలో మరోసారి గులాబీ జెండా ఎగురవేయాలని కోదాడ నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. బుధవారం చిలుకూరులో జరిగిన బీఆర్‌ఎస్ పార్టీ మండల స్థాయి బూత్ లెవల్ సమావేశంలో వారు మాట్లాడారు. బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్రంలో చేపట్టిన సంక్షేమ పథకాలను గ్రామ స్థాయిలో ప్రచారం చేసి పార్టీ గెలుపునకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొండా సైదయ్య, నలబోలు శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, చైర్మన్లు, డైరెక్టర్లు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మాదిగలకు రాజకీయ ప్రాధాన్యం కల్పించాలి



మాదిగల యుద్ధభేరి కరపత్రం ఆవిష్కరిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

హుజూర్‌నగర్ : మాదిగలకు రాజకీయ ప్రాధాన్యం కల్పించాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి చింత బాబు మాదిగ అన్నారు. హైదరాబాద్‌లో నవంబర్ 5న నిర్వహించబోయే మాదిగల యుద్ధభేరి కరపత్రాలను బుధవారం హుజూర్‌నగర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో మాదిగలకు రాజకీయాల్లో ప్రాధాన్యం, సామాజిక న్యాయం జరగాలన్నారు. అన్ని రాజకీయ పార్టీలు మాదిగ డిక్లరేషన్ ప్రకటించాలని, రాబోయే ఎన్నికల్లో మాదిగలకు 23 సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ సాక్షిగా సీఎం కేసీఆర్ ఇచ్చిన ఎస్సీ వర్గీకరణ హామీకి కట్టుబడి ఉండాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ టీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పెంటయ్య, రాష్ట నాయకులు వెంకటనారాయణ, జిల్లా నాయకులు వెంకటేశ్వర్లు రేడపంగు కాశయ్య, మండల నాయకులు నాగరాజు, సుధాకర్, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, వెంకన్న, బుడ్డమ్మ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట కాంగ్రెస్ అభ్యర్థిని ప్రకటించకపోవడం తగదు

అర్వపల్లి: అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించిన అభ్యర్థుల మొదటి జాబితాలో సూర్యాపేట స్థానాన్ని ప్రకటించకపోవడం తగదని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు దరూరి యోగానందచారి అన్నారు. బుధవారం ఆయన స్థానికంగా విలేకరులతో మాట్లాడారు. మాజీ మంత్రి దామోదర్‌రెడ్డిని సూర్యాపేట అభ్యర్థిగా మొదటి జాబితాలోనే ప్రకటిస్తే ఆయనను పార్టీ గౌరవించినట్లు ఉండేదని పేర్కొన్నారు.

మహాలక్ష్మీ దేవిగా అమ్మవారు



నేరేడుచర్ల : విజయదుర్గ ఆలయంలో కుంకుమ పూజలో పాల్గొన్న మహిళలు

కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాలోని గ్రామాల్లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. బుధవారం అమ్మవారు మహాలక్ష్మి దేవి అలంకరణలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. – సాక్షి నెట్‌వర్క్



గరిడేపల్లిలో కనకదుర్గమ్మకు పూజలు చేస్తున్న భక్తులు



చిలుకూరు : మహాలక్ష్మి అలంకరణలో దుర్గామాత



మఠంపల్లిలో..



మోతె : నర్సింహాపురంలో దుర్గామాత పూజలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు